పసరుతిత్తి నాళానికి స్టెంట్

❖ శస్త్రచికిత్స చేయకుండా రాళ్లు తొలగింపు

వివరాలు వెల్లడిస్తున్న కిరణ్‌కుమార్, పక్కన నాగూర్‌బాషా, వీరాస్వామి తదితరులు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనాసుపత్రి గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగానికి ప్రాణాపాయ స్థితిలో వచ్చిన రోగికి అత్యాధునిక విధానంలో చికిత్స చేసి వైద్యులు ప్రాణ భిక్ష పెట్టారు. పసరుతిత్తి నాళానికి నూతన విధానంలో స్టెంట్ వేసి రోగికి సాంత్వన చేకూర్చారు. ఆ వివరాలను గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం సహాయ ఆచార్యుడు నాగూర్‌బాషాతో కలిసి సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ శనివారం విలేకరులకు వెల్లడించారు. గుంటూరు గ్రామీణ మండలం ఏటుకూరు గ్రామానికి చెందిన ఆవుల వీరాస్వామి(76) ఈ నెల 14వ తేదీన కళ్లు పచ్చబడటం, కడుపు నొప్పి సమస్యలతో గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగానికి వచ్చారు. ఆ విభాగం అధిపతి ఆచార్య కవిత నేతృత్వంలో సహాయ ఆచార్యుడు నాగూర్‌బాషా అతనికి పరీక్షలు నిర్వహించారు. రోగితో మాట్లాడగా. . గాల్ బ్లాడర్‌లో రాళ్లు ఏర్పడితే ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పొట్ట తెరిచి శస్త్రచికిత్స చేసినట్లు తెలిసింది. అనంతరం గాల్ బ్లాడర్‌లో ఏర్పడిన రాళ్లు కిందికి దిగి పసరుతిత్తి నాళంలోకి చేరాయి. అవి మూడు సెంటీమీటర్ల పరిమాణంలో ఉన్నందున నాళానికి అడ్డు పడ్డాయి. ఫలితంగా రోగి కామెర్ల సమస్యతో పాటు తీవ్రమైన కడుపు నొప్పితో బాధ పడుతున్నారు. వృద్ధాప్యంతో పాటు ఇప్పటికే ఒక సారి శస్త్రచికిత్స చేయించుకున్నందున సంప్రదాయ విధానంలో ఆపరేషన్ చేయడం కష్టమని వైద్యులు నిర్ణయించారు. శస్త్రచికిత్స చేయకుండానే చికిత్స చేయాలని భావించారు. మామూలు ఎండోస్కోపీ కెమెరా గొట్టాల్లో ఎదురుగా ఉండే దృశ్యాలే కనిపిస్తాయి. సర్వజనాసుపత్రిలోని ఈఆర్‌సీపీ పరికరం సాయంతో పక్క నుంచే దృశ్యాలు చూడొచ్చు. ఆ పరికరం గొట్టానికి ఇతర సాధనాలు అమర్చి పసరుతిత్తి నాళానికి స్టెంట్ వేసి అందులో ఇరుక్కుపోయిన రాళ్లను తొలగించారు. 'ఈ సమస్యను సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే ప్రాణాలకే ముప్పు వాటిల్ల వచ్చు. ఈ లోపాన్ని చక్కదిద్దడం ఎంతో సంక్లిష్టం. దీనికి ప్రత్యేక నైపుణ్యం ఉన్న వైద్యులను ఎంచుకోవడం అవసరం. అత్యంత ఖరీదైన ఈ చికిత్సను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా చేశాం.' అని వైద్యులు వివరించారు. చికిత్సలో కవిత, నాగూర్ బాషా, శివరామకృష్ణ, మత్తు వైద్యులు పోలయ్య, విష్ణుమహేష్ తదితరులు పాల్గొన్నారు.

26న విద్యుత్తు ఉద్యోగుల సమస్యలపై సదస్సు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధనకు 26న విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఏపీ విద్యుత్తు ట్రేడ్ యూనియన్స్ నాయకులు కోరారు. ఈమేరకు శనివారం అన్ని సబ్-స్టేషన్‌ల వద్ద ఆయా సంఘాల నాయకులు గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు చెన్నకేశవులు, రాంప్రభాకర్‌లు మాట్లాడుతూ తెలంగాణాతో పోల్చుకుంటే ఇక్కడి ఉద్యోగులకు సుమారు 30 శాతం తక్కువ జీతం వస్తోందన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పవన్, నాగరాజు, కోశాధికారి రాంబాబులు మాట్లాడుతూ తెలంగాణాలో ఒప్పంద నైపుణ్య కార్మికులకు ఒక్కొక్కరికి నెలకు రూ. 43,162లు ఇస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో రూ. 20,598 మాత్రమే ఇవ్వడం బాధాకరమన్నారు. ఈ సమస్యల పరిష్కారానికై నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సులో అధిక సంఖ్యలో విద్యుత్తు ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

జిల్లాలో సగటు వర్షపాతం 2.7 మి.మీ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు సగటున 2.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. చేబ్రోలు మండలంలో 9.4 మి.మీ., తెనాలి 6.4, కాకుమాను 5.6, దుగ్గిరాల 4.8, పెదకాకాని 4.6, గుంటూరు తూర్పు 4.2, గుంటూరు పశ్చిమ 4, కొల్లిపర 2.6, వట్టిచెరుకూరు 2.2, పొన్నూరు 1.4, ఫిరంగిపురం 1.2, తాడికొండ 1.2, తుళ్లూరు 0.8, మంగళగిరి 0.4, తాడేపల్లి 0.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

ట్రిపుల్‌ఐటీలో 185 సీట్లు మిగులు

వేంపల్లె, న్యూస్‌టుడే : వైయస్ఆర్ జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో 2023-24 విద్యాసంవత్సరానికి 185 సీట్లు మిగిలిపోయినట్లు అధికారులు తెలిపారు. డైరెక్టర్ సంధ్యారాణి నేతృత్వంలో కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం, శనివారం ప్రవేశాల ప్రక్రియ కొనసాగించారు. మొత్తం 1087 సీట్లకు గాను 902 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందగా, 185 సీట్లు మిగిలిపోయినట్లు పేర్కొన్నారు. మిగిలిన ఈ సీట్లను ఇప్పటికే దరఖాస్తు చేసుకుని రెండో మెరిట్ జాబితాలో ఉన్న విద్యార్థులకు కేటాయించనున్నారు.

కోరిన విత్తనం కరవాయె!

✶ రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో లేని సరకు

✶ అధిక ధరలకు నల్లబజారులో మిరప రైతుల కొనుగోలు

ఈనాడు, అమరావతి

ఏడాది కాలంగా మిర్చి ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతుందని అంచనా. దీంతో మిర్చి విత్తనాల కొరత వెంటాడుతోంది. అవసరానికి మార్కెట్‌లో లభించడం లేదు. రెండు కంపెనీల వాటికి తీవ్రమైన కొరత ఏర్పడింది. గతేడాది బాగా డిమాండ్ ఉన్న కంపెనీ విత్తనాలకు మొన్నటివరకు పెద్దగా డిమాండ్ లేదు. రైతులు కోరిన విత్తనాలు దొరకకపోవడంతో గతేడాది డిమాండ్ ఉన్న వాటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. దీంతో అవి కూడా అందుబాటులో లేకుండా చేసిన వ్యాపారులు నల్లబజారులో అధిక ధరకు విక్రయిస్తున్నారు. మధ్యస్థ రకంగా పేరు పొందిన రెండు కంపెనీల విత్తనాలు రెండు జిల్లాల పరిధిలో ఎక్కడా లభించకపోవడంతో వ్యవసాయాధికారులు సైతం రైతులకు ఇవ్వలేని పరిస్థితి. మరోవైపు డిమాండ్ ఉన్న వాటికి ప్రజాప్రతినిధులు సిఫార్సులు చేయడంతో వ్యాపారుల నుంచి నేరుగా వారికి అందేలా చూస్తున్నారు. డిమాండ్ ఉన్నవి ఆర్బీకేలకు అరకొరగా వస్తే పలుకుబడి ఉన్నవారికే దక్కుతున్నాయి. ఆర్బీకేల్లో ఉన్న వాటిపై రైతులు ఆసక్తి చూపకపోవడం, అవసరమైనవి అందుబాటులో లేకపోవడంతో మిర్చి విత్తనాల అంశంలో ఆర్బీకేలు పెద్దగా తమకు ఉపయోగపడడం లేదని మిరప రైతులు చెబుతున్నారు.

మధ్యస్థ, లావు రకాలకు డిమాండ్

మిర్చి పంట సాగు చేయడానికి పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. దీనికితోడు మిర్చి కోతల సమయంలో క్వింటా కోతకు రూ. 3వేలు వరకు కూలీలకు వెచ్చించాల్సి వస్తోంది. తేజ రకం మిరపకాయలు చిన్నగా ఉన్నందున కోయడం సమస్యగా ఉందని, కూలీలు ఎక్కువగా అవసరమవుతారని రైతులు భావిస్తున్నారు. ఈనేపథ్యంలో మధ్యస్థ, లావు రకాల సంకర మిర్చి రకాలను ఈ ఏడాది ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఈ విత్తనాలను సరఫరా చేసే ప్రధానమైన కంపెనీ ఒకటి సీజన్ ప్రారంభం నుంచి అరకొరగానే సరఫరా చేయడంతో మరింత డిమాండ్ ఏర్పడింది. ఏ స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చినా గుంటూరు, పల్నాడు జిల్లాలకు ఆ కంపెనీ కోరినన్ని విత్తనాల్లో 25శాతం కూడా సరఫరా చేయలేదు. కొందరు రైతులు ఈ పరిస్థితిని గుర్తించి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి తెలిసిన వ్యక్తుల ద్వారా విత్తనాలు సమకూర్చుకుంటున్నారు. మిర్చి రైతులు ఎంత ముందుచూపుతో ఉన్నారంటే నల్లతామర పురుగు నివారించే పురుగుమందుల కొరత వస్తుందన్న ఉద్దేశంతో అన్‌సీజన్ అయినప్పటికీ ఇప్పుడే కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారు. ఎంత వెచ్చించి అయినా కోరిన విత్తనం సాగు చేసుకోవాలన్నా తాపత్రయంలో సాగుదారులు ఉన్నారు. మిర్చి ధరలు బాగున్నందున కౌలు ధరలు కూడా ఈసారి బాగా పెరిగాయి. ఏటా పత్తి సాగు చేసే పొలాల్లోనూ ఈసారి మిర్చి సాగుకు పొలాలు సిద్ధం చేస్తున్నారు. రెండు జిల్లాల్లో లక్ష హెక్టార్ల విస్తీర్ణం దాటుతుందన్న అంచనాలు ఉన్నాయి.

కృత్రిమ కొరత సృష్టించి.. ధర పెంచి..

రైతులు కోరుకున్న విత్తనాలు అరకొరగా సరఫరా అవుతున్న వాటిని వ్యాపారులు దాచేసి నల్లబజారులో అధిక ధరకు అమ్మి సొమ్ము చేసుకున్నారు. గుంటూరు నగరంలో విత్తన విక్రయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న వ్యాపారి ఒకరు నగరానికి సమీపంలోని నరసరావుపేట, సత్తెనపల్లి మార్గాల్లో కలిసే గ్రామంలో ఇతరుల పేరుతో దుకాణం తెరిచి అక్కడ విక్రయిస్తున్నారు. నగరంలోని దుకాణంలో నిల్వలు లేవంటూ విక్రయించకుండా గ్రామంలో ఉన్న దుకాణంలోనే అమ్ముతున్నారు. ఇక్కడైతే సిఫార్సులు, ఇతరత్రా సమస్యలు ఉంటాయని గుర్తించి ముందుచూపుతో వ్యవహారాన్ని చక్కబెట్టుకుంటున్నారు. అటు పల్నాడు ప్రాంతంలోని వ్యాపారులు డిమాండ్ ఉన్న విత్తనాలను అధిక ధరకు విక్రయిస్తున్నా బిల్లుల్లో మాత్రం గరిష్ఠ చిల్లర ధర నమోదు చేస్తున్నారు. ఆర్బీకేల్లో లభ్యత లేదని తెలుసుకున్న వ్యాపారులు కొందరు కృత్రిమ కొరత సృష్టించి ధర మరింత పెంచి విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో అనుమతి లేని విత్తనాలు విక్రయాలు జరగడంతోపాటు ప్రధాన కంపెనీలను పోలిన నకిలీ విత్తన సంచులు రైతులకు అంటగట్టే ప్రమాదం ఉంది. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగిన ఉదంతాలు ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయశాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది.

పాఠశాలల్లో సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాల పంపిణీ

పుస్తకాలు ఇస్తున్న డీఈవో శైలజ, పక్కన వెంకటేశ్వరరావు, ఖాశీం తదితరులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: స్థానిక పాతబస్టాండ్ వద్దనున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలను జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి బడిలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలు ముందుగానే అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలు, సదుపాయాలు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదువుకుని ఉన్నత భవిత అందుకోవాలన్నారు. ఆమె వెంట ఉపవిద్యాశాఖాధికారి పి.వెంకటేశ్వరరావు, ఉర్దూ పాఠశాలల డీఎ ఎండీ ఖాశీం, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తదితరులున్నారు.

'పవన్ అంటే సీఎంకు భయం'

బ్రాడీపేట, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధిని కాంక్షించని సీఎం జగన్ కేవలం బటన్లు మాత్రమే నొక్కుతున్నారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు విమర్శించారు. శనివారం స్థానిక లాడ్జి కూడలిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆర్థిక మంత్రి అప్పులు తేవడం, సీఎం బటన్లు నొక్కడం పరిపాటిగా మారిందని అన్నారు. బటన్లు నొక్కాక ఎంత మంది లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బు జమవుతుందో కూడా తెలియడం లేదని అన్నారు. అమ్మఒడి పథకం సొమ్ము సగం మందికి పడలేదని తెలిపారు. లబ్ధిదారుల ఖాతాల్లో రూ.9 వేల - రూ. 10 వేలు మాత్రమే పడ్డాయని వెల్లడించారు. సీఎం ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లాలకు వెళ్లినప్పుడు తన హయాంలో సాధించిన విజయాలు, చేయబోయే అభివృద్ధి పనుల గురించి చెబుతారని, జగన్ మాత్రం ప్రభుత్వ లోపాలను కప్పిపుచ్చుకునేందుకు పవన్ కల్యాణ్‌పై విమర్శలకు దిగుతున్నారని పేర్కొన్నారు. జనసేనకు ఎమ్మెల్యేలు లేరు, పార్టీ ఎప్పుడు పాలించలేదు. అయినా పవన్ కల్యాణ్ అంటే జగన్‌కు ఎందుకు భయమో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. వాలంటీర్లతో గొడ్డుచాకిరీ, అసాంఘిక కార్యక్రమాలు చేయిస్తూ... ఎవరైనా ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. సీఎం తన సంస్కారాన్ని కూడా మర్చిపోయి పవన్‌ను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, నాయకులు మాణిక్యాలరావు, రామచంద్రప్రసాద్, మల్లిక, త్రినాథ్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బడి వరిసరాలు పరిశీలిస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు

ఎస్‌కేబీఎం పాఠశాల పరిస్థితి దారుణం

గుంటూరు ఏటీ అగ్రహారంలోని ఎస్‌కేబీఎం పాఠశాల పరిసరాలు అధ్వానంగా ఉన్నాయని వెంకటేశ్వరరావు విమర్శించారు. శనివారం పాఠశాలను నాయకులతో కలిసి పరిశీలించారు. అపరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకోవడం సరికాదని అన్నారు. నాడు-నేడు పనులేమో కానీ బడి వాతావరణం చదువుకు అనుకూలంగా లేదన్నారు. సీఎం జగన్ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. రెండు రోజుల్లో బడిని పరిశుభ్రంగా తీర్చిదిద్దకపోతే జనసేనే ఆ పని చేస్తుందని అన్నారు. పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రభుత్వం స్పందించపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు నగర శివారు అడవితక్కెళ్లపాడులోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి చేరేందుకు షెడ్యూల్డ్ కులాల కేటగిరిలో 34 సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపల్ ఎం.జాన్‌వెస్లీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ఎస్సీ అభ్యర్థులు (బాలురు) ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తులను గురుకులంలో అందజేయాలని కోరారు. 2021-22, 2022-23 సంవత్సరాల్లో 3, 4 తరగతులు చదవడంతో పాటు అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం రూ.లక్ష లోపు ఉండాలన్నారు. ఇతర వివరాలకు 99497 11896, 73965 83515 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభకు ఏర్పాట్లు పూర్తి

మంగళగిరి, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వద్ద ఈ నెల 23వ తేదీ రామచంద్ర యాదవ్ నేతృత్వంలో ప్రకటించనున్న నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏపీ ప్రజా సింహం గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాలకు అండగా ఉండేలా తమ పార్టీ ఉండబోతోందని ప్రకటించారు. సాయంత్రం మూడు గంటలకు సభ ప్రారంభమవుతుందని తెలిపారు.

ఫ్రీక్వెన్సీ థెరపీపై అవగాహన సదస్సు నేడు

తాడేపల్లి, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా తాడేపల్లి మానస సరోవర ధ్యానాశ్రమంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఫ్రీక్వెన్సీ థెరపీపై ఉచిత అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకుడు కళ్లం రామిరెడ్డి తెలిపారు. శారీరక, మానసిక సమస్యలను హీలీ పరికరంతో ఎలా తగ్గించవచ్చో వైద్యుడు రవినారాయణ అవగాహన కల్పిస్తారన్నారు. గుంటూరు, ఉమ్మడి కష్ణా జిల్లాల ప్రజలు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చేయి చేయి కలిపి.. దారి బాగు చేసి..

సొపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: మండలంలోని సొపాడు రైతులు తమ పంట పొలాల మధ్య అధ్వానంగా మారిన డొంకరోడ్డుకు స్వచ్ఛందంగా మరమ్మతులు చేయించారు. ఎరువులు, పురుగు మందులు, పంట ఉత్పత్తులను ఈ దారిలోనే తరలించేవారు. అయితే గుంతలు పడి అధ్వానంగా మారడంతో బాగు చేయించాలని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం కలగలేదు. రెండు వైపుల ఉన్న మురుగు కాలువల్లోనూ పూడిక తీయడం లేదు. దీంతో వర్షాలు కురిసినప్పుడు పంటలు మునిగిపోతున్నాయి. సమస్యను తామే పరిష్కరించుకోవాలని రైతులు స్వచ్ఛందంగా రూ.లక్ష విరాళాలు సేకరించి పొక్లెయినర్‌తో రోడ్డు అభివృద్ధి చేశారు. మురుగు కాలువల్లో పూడికను తీయించారు.

పొక్లెయిన్‌తో దారికి మరమ్మతులు

అమృత్ సరోవర్ చెరువుల చిత్రీకరణ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జిల్లాలో నిర్మించిన అమృత్ చెరువులను సినీ దర్శకుడు డాక్టర్ కన్నన్ చిత్రీకరించారు. శుక్ర, శనివారాల్లో జిల్లాలోని దుగ్గిరాల, తెనాలి, పెదకాకాని, ఫిరంగిపురం మండలాల్లోని చెరువులను కన్నన్ బృందం సందర్శించి చిత్రీకరించడంతో పాటు గ్రామస్థుల అభిప్రాయాలను తీసుకున్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.యుగంధర్‌కుమార్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 119 కేసుల పరిష్కారం

గుంటూరులీగల్, న్యూస్‌టుడే: జిల్లా కోర్టులో శనివారం నిర్వహించిన ప్రత్యేక లోక్‌అదాలత్‌లో 119 వాహన ప్రమాద కేసులు పరిష్కరించారు. ఒకటో అదనపు జిల్లా జడ్జి రాజగోపాలరావు అధ్యక్ష తన జరిగిన లోక్‌అదాలత్‌లో వాహన ప్రమాద కేసుల పరిష్కారానికి పలు బీమా సంస్థల అధికారులు, న్యాయవాదులు హాజరయ్యారు. బాధితులకు రూ.7,34,000 నష్టపరిహారాన్ని మంజూరు చేసినట్లు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రమౌళీశ్వరి తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీ ఎస్‌బీజీ పార్థసారథి పర్యవేక్షించారు.

kotak®

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 27, బికెసి సి27, జి బ్లాక్, బాంద్రా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి–400051.
శాఖ కార్యాలయం: 29-4-19, కేదండరామిరెడ్డి స్ట్రీట్, రెచ్‌మోన్ పార్క్ వాటర్ ట్యాంక్ ఎదురుగ, గవర్నర్‌పేట, విజయవాడ–520002.

అనుబంధం-IV-A [రూల్ 8(6) యొక్క నిబంధనను చూడండి]

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) మరియు 8(6)కు గల నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం కం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారెంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు **తనఖాపెట్టబడిన/చార్జిచేయబడిన** మరియు కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్/కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిచే సూచనాత్మక/భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువతెలిపిన స్థిర ఆస్తి/ఆస్తులు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన 19 జులై 2023 నాటికి **రూ.4,72,51,677.59/-** (నాలుగు కోట్ల డెబ్భైరెండు లక్షల యాభైఒక్క వేల ఆరు వందల డెబ్భైఏడు రూపాయల యాభైతొమ్మిది పైసలు మాత్రమే) సొమ్మును మరియు దానిమీద కాంట్రాక్టపరమైన రేటుచొప్పున తదుపరి వడ్డీ, ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలను 1) **M/s** సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రైస్ మిల్, ప్రాతినిధ్యం వహించువారు మేనేజింగ్ పార్టనర్ శ్రీ **ఉడుత రాజేంద్ర ప్రసాద్**, #1-34-251, మెయిన్ రోడ్, మారుతి నగర్, గుంటూరు-522006. **మరిక చిరునామా: M/s** సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రైస్ మిల్, ప్రాతినిధ్యం వహించువారు మేనేజింగ్ పార్టనర్ శ్రీ **ఉడుత రాజేంద్ర ప్రసాద్**, డోర్ నెం.1-8-17, జండాచెట్టు బజార్, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006 (రుణగ్రహీత). 2) శ్రీ **ఉడుత రాజేంద్ర ప్రసాద్**, S/o స్వర్గీయ శ్రీ **ఉడుత నరసయ్య**, డోర్ నెం.1-8-17, జండాచెట్టు బజార్, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006 (సహ-రుణగ్రహీత/గ్యారెంటర్). 3) శ్రీ **ఉడుత పెద్దన్న**, S/o స్వర్గీయ శ్రీ **ఉడుత నరసయ్య**, డోర్ నెం.1-8-19/బి, జండాచెట్టు బజార్, గుజ్జనగుండ్ల, బొడ్డురాయి సమీపాన, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006 (సహ-రుణగ్రహీత/గ్యారెంటర్). 4) శ్రీ **ఉడుత వేణుగోపాల్**, డోర్ నెం.1-8-19/బి, జండాచెట్టు బజార్, గుజ్జనగుండ్ల, బొడ్డురాయి సమీపాన, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006 (సహ-రుణగ్రహీత/గ్యారెంటర్). 5) శ్రీమతి **ఉడుత భారతి**, డోర్ నెం.1-8-19/బి, జండాచెట్టు బజార్, గుజ్జనగుండ్ల, బొడ్డురాయి సమీపాన, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006 (సహ-రుణగ్రహీత/గ్యారెంటర్). 6) శ్రీ **ఉడుత బాలాజి**, S/o స్వర్గీయ శ్రీ **ఉడుత నరసయ్య**, డోర్ నెం.1-8-24, బొడ్డురాయి సమీపాన, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006 (సహ-రుణగ్రహీత/గ్యారెంటర్). 7) కుమారి **ఉడుత లక్ష్మీనాక్షి**, డోర్ నెం.1-8-24, బొడ్డురాయి సమీపాన, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006 (సహ-రుణగ్రహీత/గ్యారెంటర్). 8) శ్రీ **ఉడుత జగదీష్**, S/o స్వర్గీయ శ్రీ **ఉడుత నాగేశ్వరరావు**, డోర్ నెం.1-8-24, బొడ్డురాయి సమీపాన, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006 (సహ-రుణగ్రహీత/గ్యారెంటర్). 9) M/s శివ ఫిల్లింగ్ స్టేషన్, ప్రాతినిధ్యం వహించువారు దీని మేనేజింగ్ పార్టనర్ శ్రీ **ఉడుత వేణుగోపాల్**, డోర్ నెం.1-8-24, సెంట్రల్ స్టోర్ సమీపాన, గుజ్జనగుండ్ల, పట్టాభిపురం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006 (సహ-రుణగ్రహీత/గ్యారెంటర్) వారినుండి రాబట్టుకునేందుకు 28.08.2023న "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడతాయి.

తెలిసిన ఎన్‌కంబ్రెన్స్‌లతో స్థిర ఆస్తి/ఆస్తుల సంక్షిప్త వివరము మరియు విక్రయ నియమనిబంధనలు:

రుణ ఖాతా నెం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(లు) పేరు	డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం	రిజర్వు ధర (RP)	EMD (RP లో 10%) మరియు చివరి తేది	తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం	బకాయి మొత్తం	పవేని తెలిసిన రుణభారాలు
LAP17673478, LAP17681859, LAP17782832 & LAP18203291 (CRN 11483900)	1) మెసర్స్ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రైస్ మిల్, 2) శ్రీ ఉడుత రాజేంద్ర ప్రసాద్, 3) శ్రీ ఉడుత పెద్దన్న, 4) శ్రీ ఉడుత వేణుగోపాల్, 5) శ్రీమతి ఉడుత భారతి, 6) శ్రీ ఉడుత బాలాజి, 7) Ms ఉడుత లక్ష్మి మీనాక్షి, 8) శ్రీ ఉడుత జగదీష్, 9) మెసర్స్ శివ ఫిల్లింగ్ స్టేషన్	12.04.2023 నాటికి రూ.4,56,39,999.46 పైసలు (నాలుగు కోట్ల యాభై లక్షల ముప్పైతొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే).	ఐటం-I కొరకు RP మొత్తం: రూ.8,14,78,000/- (ఎనిమిది కోట్ల పద్నాలుగు లక్షల డెబ్భై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే). ఐటం-II కొరకు RP మొత్తం: రూ.65,03,000/- (అరవై ఐదు లక్షల మూడు వేల రూపాయలు మాత్రమే). ఐటం-III కొరకు RP మొత్తం: రూ.1,07,99,000/- (ఒక కోటి ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే). ఐటం-IV కొరకు RP మొత్తం: రూ.75,78,000/- (డెబ్భై ఐదు లక్షల డెబ్భై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే). **పూర్తి RP మొత్తం: రూ.10,63,58,000/-** (పది కోట్ల అరవై మూడు లక్షల యాభై ఎనిమిది వేల ర